10-05-2025
శనివారం
మల్కాజిగిరి

jayabherinews

JAYABHERIDAILY.COM

ప్రభాత

# జయభేరి

తెలుగు దినపత్రిక

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

సంపుటి : 02 | సంచిక : 226 | పేజీలు : 8 | వెల : 4

ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి

JB
జయభేరి

## త్రివిధ దళాధిపతులతో రాజనాథ్ మీటింగ్



**పెరిగిన ఉద్రిక్తతల మధ్య ప్రస్తుత పరిస్థితిని అంచనా వేయడం, తదుపరి చర్యలను ప్లాన్ చేయడంపై ఈ సమావేశం దృష్టి సారించింది. "రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ న్యూఢిల్లీలోని సౌత్ బ్లాక్‌లో జరిగిన ఉన్నత స్థాయి సమావేశానికి అధ్యక్షత వహించారు,**

**జయభేరి, న్యూఢిల్లీ, మే 9 :**

భారత్‌పాకిస్తాన్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలతో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ న్యూఢిల్లీలోని సౌత్ బ్లాక్‌లో త్రివిధ దళాల అధిపతులను కలిశారు. బీహార్‌లోని పాట్నా పర్యటన రక్షణ మంత్రి సింగ్ రద్దు చేసుకున్నారు. సౌత్ బ్లాక్‌లో ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఇక్కడ కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (CDS), ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ చీఫ్‌లు, డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (DGMO) తో భద్రతా పరిస్థితిని సమీక్షించారు. పెరిగిన ఉద్రిక్తతల మధ్య ప్రస్తుత పరిస్థితిని అంచనా వేయడం, తదుపరి చర్యలను ప్లాన్ చేయడంపై ఈ సమావేశం దృష్టి సారించింది."రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ న్యూఢిల్లీలోని సౌత్ బ్లాక్‌లో జరిగిన ఉన్నత స్థాయి సమావేశానికి అధ్యక్షత వహించారు, పశ్చిమ సరిహద్దులో భద్రతా పరిస్థితి, భారత సాయుధ దళాల కార్యాచరణ సంసిద్ధతను సమీక్షించారు" అని రక్షణ మంత్రిత్వ శాఖ సోషల్ మీడియా పోస్ట్‌లో తెలిపింది."ఈ సమావేశానికి చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్, చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, చీఫ్ ఆఫ్ నావల్ స్టాఫ్ అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠి, చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ ఎపి సింగ్, రక్షణ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్ హాజరయ్యారు" అని అది తెలిపింది. జమ్మూ కాశ్మీర్‌లోని నియంత్రణ రేఖ వెంబడి పాకిస్తాన్ భారీ దాడులకు పాల్పడటం,

...మిగతాది 2 లో



## రంగంలోకి టెరిటోరియల్ ఆర్మీ

**పహల్గామ్ ఉగ్రదాడి.. దానికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌తో భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న వేళ కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.**

**జయభేరి, న్యూఢిల్లీ మే 9:**

ప్రస్తుత పరిస్థితుల్లో దేశ భద్రతను మరింత పటిష్టం చేసేందుకు, సాధారణ సైన్యానికి సహాయం అందించేందుకు టెరిటోరియల్ ఆర్మీని రంగంలోకి దించేందుకు ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేదికి విస్తృత అధికారాలను కల్పిస్తూ.. రక్షణ మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. టెరిటోరియల్ ఆర్మీ రూల్స్ 1948లోని రూల్ 33 ప్రకారం రక్షణ శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ కొత్త అధికారాల ద్వారా ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది.. టెరిటోరియల్ ఆర్మీలోని అధికారులను, సిబ్బందిని అత్యవసర భద్రతా విధుల కోసం లేదా సాధారణ సైన్యం కార్యకలాపాలకు మద్దతుగా ఉపయోగించవచ్చు.రక్షణ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన సర్క్యులర్ ప్రకారం, టెరిటోరియల్ ఆర్మీ రూల్ అధికారాలను వినియోగిస్తూ.. కేంద్ర ప్రభుత్వం టెరిటోరియల్ ఆర్మీలోని ప్రతి అధికారిని అవసరమైన కాపలా కోసం లేదా సాధారణ సైన్యానికి మద్దతుగా లేదా అనుబంధంగా ఉండేందుకు పిలిచే అధికారాన్ని ఆర్మీ చీఫ్‌కు మంజూరు చేస్తోందని స్పష్టం చేసింది. ప్రస్తుతం ఉన్న 32 ఇన్ఫాంట్రీ బెటాలియన్ల (టెరిటోరియల్ ఆర్మీ) నుంచి 14 బెటాలియన్లను సదరన్ కమాండ్, ఈస్టర్న్ కమాండ్, వెస్టర్న్ కమాండ్, సెంట్రల్ కమాండ్, నార్తర్న్ కమాండ్, సౌత్ వెస్టర్న్ కమాండ్, అండమాన్ నికోబార్ కమాండ్, ఆర్మీ ట్రైనింగ్ కమాండ్ (ఆర్ట్రాక్) ప్రాంతాల్లో మోహరించనున్నారుఅయితే బడ్జెట్ లో నిధులు అందుబాటులో ఉంటే లేదా అంతర్గత పొదుపుల

...మిగతాది 2 లో

## స్లీపర్ సెల్స్‌పై డేగ కన్ను



**జయభేరి, హైదరాబాద్, మే 9:**

ఆపరేషన్ సింధూర్ తర్వాత టెర్రర్ స్లీపర్ సెల్స్ యాక్టీవ్ కాబోతున్నాయా? నిఘా వర్గాల హెచ్చరికలతో స్లీపర్ సెల్స్‌పై ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాయా? గత అనుభవాల దృష్ట్యా స్లీపర్ సెల్స్‌పై హైదరాబాద్ పోలీసు యంత్రాంగం డేగ కన్నేస్తోంది. మిస్ వరల్డ్ పోటీలు.. యుద్ధ సంకేతాలతో భాగ్యనగరం పోలీసులను ముఖ్యమంత్రి రేవంత్ అలెర్ట్ చేశారు. ఎలాంటి పరిస్థితులైనా ఎదుర్కొనేలా తెలుగు రాష్ట్రాలు సన్నద్ధమవుతున్నాయి. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత దేశంలో మరిన్ని దాడులు జరిగే అవకాశం ఉందని నిఘా వర్గాలు ఇప్పటికే హెచ్చరికల జారీ చేశాయి. దాంతో.. కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమై.. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. దేశవ్యాప్తంగా భద్రత కట్టుదిట్టం చేయాలని, బలగాలు అప్రమత్తంగా ఆదేశించింది. ఈ క్రమంలోనే.. దేశంలో అలెర్ట్ కొనసాగుతోంది. పహల్గామ్‌లో ముష్కర కర్కశకాండ వెనుక లోకల్ స్లీపర్‌సెల్స్ హస్తం ఉందనే

...మిగతాది 2 లో





## జోహార్ మురళీనాయక్

**- జయభేరి, అమరావతి:**

పాకిస్తాన్ తో జరుగుతున్న యుద్ధంలో సత్యసాయి జిల్లా కల్లితండాకు చెందిన జవాను మురళీ నాయక్ వీర మరణం పొందడం తీవ్ర వేదనను కల్గించిందని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. దేశ రక్షణ కోసం ప్రాణాలు విడిచిన మురళీ నాయక్ వీర మరణం తెలుగు ప్రజలకే కాక దేశ ప్రజలందరికీ స్పూర్తి దాయకం. పాకిస్తాన్‌తో యుద్ధంలో మురళీ నాయక్ ప్రదర్శించిన ధైర్యసాహసాలకు బిగ్ సెల్యూట్. మురళీ నాయక్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుడ్ని ప్రార్ధిస్తున్నాను. మురళీ నాయక్ కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి. మురళీ నాయక్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు.

## రేవంత్ రెడ్డి లాంటి దివాళా కోరు మాటలు ఎవరూ మాట్లాడలేదు



- ఖమ్మం జిల్లా తల్లాడ మండలం మిట్టపల్లి గ్రామంలో స్వర్గీయ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ రాయల శేషగిరిరావు విగ్రహన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆవిష్కరించారు.

**జయభేరి, ఖమ్మం:**

మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యేలు కందాళ ఉపేందర్‌రెడ్డి, రేగా కాంతారావు , వనమా వెంకటేశ్వరరావు, హరిప్రియ నాయక్, కొండబాల కోటేశ్వరరావు, మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు, మదన్ లాల్, జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు హాజరయ్యారు.

...మిగతాది 2 లో

## ఎల్ ఆర్ ఎస్ తో 200 కోట్ల పైగా ఆదాయం



**జయభేరి, హైదరాబాద్, మే 9:**

తెలంగాణలో హాట్ టాపిక్‌గా ఉన్న లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం.. లేఔట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ ఎల్ఆర్ఎస్ గడువు ముగిసింది. అయితే ఇకపై కూడా ప్రజలు ఎల్ఆర్ఎస్ ఫీజులు చెల్లించవచ్చని.. కాకపోతే రాయితీ వర్తించదని అధికారులు తెలిపారు. హెచ్ఎండీఏ పరిధిలో ఎల్ఆర్ఎస్ కింద రూ.218 కోట్ల ఆదాయం సమకూరింది.

...మిగతాది 2 లో

## వ్యభిచార వృత్తి తప్పు!? ఒప్పు..!?

## జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇండ్లు



- ఈ నెల చివరిలోగా ప్రెస్ అకాడెమీ భవనం ప్రారంభిస్తాం
- రాష్ట రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**జయభేరి, హైదరాబాద్:**

అర్హులైన జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. గ్రామీణ ప్రాంతాలలో నిరుపేదలైన జర్నలిస్టులకు

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## రంగంలోకి టెరిటోరియల్ ఆర్మీ

ద్వారా నిధులు సమకూర్చిన తర్వాత మాత్రమే ఈ మోహరింపునకు ఆదేశాలు జారీ చేయాల్సి ఉంటుంది. రక్షణ మంత్రిత్వ శాఖ కాకుండా ఇతర మంత్రిత్వ శాఖల అభ్యర్థన మేరకు యూనిట్లను మోహరిస్తే.. ఆ ఖర్చు సంబంధిత మంత్రిత్వ శాఖల ఖాతాలోనే జమ చేయబడుతుందని.. రక్షణ మంత్రిత్వ శాఖ బడ్జెట్ కేటాయింపులో చేర్చబడదని సర్క్యులర్‌లో పేర్కొన్నారు. ఆర్మీ చీఫ్‌కు లభించిన ఈ అధికారాలు.. దేశ భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి, ఎలాంటి సవాళ్లనైనా సమర్థవంతంగా ఎదుర్కోవడానికి భారత సైన్యానికి మరింత వెసులుబాటును కల్పిస్తాయి.

## త్రివిధ దళాధిపతులతో రాజనాథ్

అనేక సైనిక స్థావరాలపై డ్రోన్ దాడులను విఫలం చేయడంతో దేశ రాజధానిలో వరుస సమావేశాలు కొనసాగుతున్నాయి.కీలకమైన సైనిక స్థావరాలు, పట్టణ కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని పాకిస్తాన్ నుంచి ప్రయోగించిన క్షిపణులు, డ్రోన్‌ల దాడిని భారత్ విజయవంతంగా అడ్డుకున్న కొన్ని గంటల తర్వాత ఈ సమావేశం జరిగింది. గురువారం రాత్రి 8:30 గంటల ప్రాంతంలో పాకిస్తాన్ వైమానిక దాడులు ప్రారంభించడంతో రాత్రిపూట నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. జమ్మూ, పఠాన్‌కోట్, ఉధంపూర్‌ను టార్గెట్ చేసుకుంది పాకిస్థాన్ అయితే భారతదేశ రక్షణ వ్యవస్థలు, సాయుధ దళాలు వెంటనే స్పందించి ప్రతి చర్యలు చేపట్టాయి. వైమానిక దాడి మధ్య శ్రీనగర్, జమ్మూ, పంజాబ్, రాజస్థాన్‌లోని వివిధ ప్రాంతాలలో విద్యుత్తు సరఫరా నిలిపేశారు. అనేక ప్రాంతాలు అంధకారంలోకి వెళ్లిపోయాయి. అంతే కాకుండా పాకిస్థాన్‌పై భారత దళాలు శక్తివంతమైన ప్రతీకార చర్య ప్రారంభించాయని, నియంత్రణ రేఖ (LOC) వెంబడి ఉన్న అనేక పాకిస్తాన్ సైనిక పోస్టులు ధ్వంసం చేశాయని రక్షణ వ్యవస్థలోని వర్గాలు తెలిపాయి. శత్రువు స్థానాలను కూల్చివేసేందుకు యాంటీ ట్యాంక్ గైడెడ్ క్షిపణులు ఉపయోగించారు. మే 8, 9 తేదీల రాత్రి మొత్తం పశ్చిమ సరిహద్దులో పాకిస్తాన్ సాయుధ దళాలు "డ్రోన్లు, ఇతర పేలుడు సామగ్రిని ఉపయోగించి దాడులను" ప్రారంభించాయని భారత సైన్యం ఒక అధికారిక తెలిపారు. డ్రోన్ దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టారు. కాల్పుల విరమణ ఉల్లంఘనను తగిన రీతిలో స్పందినట్టు "ఆర్మీ తన ప్రకటనలో నొక్కి చెప్పింది. "భారత సైన్యం దేశ సార్వభౌమత్వాన్ని, ప్రాదేశిక సమగ్రతను నిలబెట్టడానికి కట్టుబడి ఉంది. ప్రతి శత్రు ప్రయత్నాన్ని అఖండ శక్తితో ఎదుర్కొంటుంది." అని వెల్లడించింది. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా భారతదేశం ఆపరేషన్ సిందూర్ కింద సైనిక చర్య చేపట్టిన తర్వాత పాకిస్థాన్ దుశ్చర్యలకు దిగుతోంది.

## ..మాటలు ఏవరూ మాట్లాడలేదు

తల్లాడ మండలంలోని మిట్టపల్లి లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లలాడారు. కీ.శే రాయల శేషగిరిరావు విగ్రహ ఆవిష్కరణ కు నన్ను ఆహ్వానించినందుకు ధన్యవాదాలు. ధాన్యం కొనుగోలు జరగడం లేదు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారు. 17 నెలల్లో జిల్లాకు ఏం జరిగిందో ప్రజలు ఆలోచన చేయాలి. కేసీఆర్ ప్రజల కోసం సీతారామా ప్రాజెక్ట్ తెస్తే ఆ నీళ్ళు నెత్తిన జల్లుకునారు కానీ ప్రజలకు ఏమి చేయలేదు. ఉప ముఖ్యమంత్రి భట్టి అఫిడవిట్, నోట్ లు అబద్ధపు హామీలు అన్ని ఇచ్చాడు. తప్పకుండా ఇచ్చిన హామీని 100 రోజుల్లో చేస్తామని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చారు. కేసీఆర్ కిట్ అనే పథకం అద్భుతమైన పథకం. కాంగ్రెస్ వచ్చాక ఆ పథకం ఎత్తేశారని అన్నారు. రైతు బంధు గురించి ఆనాడు రెండు పంటలకు ఇస్తావా? అని అడిగిన రేవంత్ నేడు ఒక్క పంటకి కూడా ఇవ్వడం లేదు. రైతు రుణమాఫీ లేదు, షాది ముబారక్ లేదు. వాళ్ళు చెప్పిన ఏ హామీ అయినా నెరవేర్చరా? మార్పు బాగుందా? మార్పు కావాలని జిల్లా మొత్తం కాంగ్రెస్ కి ఓటేశారు. కాంగ్రెస్ ను నమ్మి మంచి మంచి నాయకులను ఓడగొట్టారు. 10 ఏళ్ల పాలన చేసిన కేసీఆర్ ను కాదన కాంగ్రెస్ విసిరిన ఆనందమైన వలలో చిక్కుకున్నారు. 6 గ్యారెంటీలు కాకుండా 420 హామీలు ఇచ్చారు. నేను చాలా మంది ముఖ్యమంత్రులను చూసా. ఎవరూ కూడా రేవంత్ రెడ్డి లాంటి దివాళా కోరు మాటలు మాట్లాడలేదు. ఢిల్లీకి పోతే దొంగలాగా చూస్తున్నారంటున్నా రేవంత్.. దొంగను దొంగాలగే చూస్తారు కదా. డిల్లీ లో అపాయింట్మెంట్ కూడా ఇవ్వడం లేదు. ప్రతి ఒక్క ప్రజాప్రతినిధి ప్రజల్లో ఉండాలి. ఉప ఎన్నిక లో బి ఆర్ ఎస్ సత్తా ఏంటో చాటాలి. డిల్లీ పార్టీలను నమ్మొద్దు అని కేసీఆర్ చిలక్కి చెప్పినట్టు చెప్పారు. ఎక్కడ ఏ ఇబ్బంది వచ్చినా మీకోసం పోరాడేది బి ఆర్ ఎస్ మాత్రమే. రాబోయే రోజుల్లో మన ఇంటి పార్టీ మన తెలంగాణ పార్టీని ఆశీర్వదించాలని అన్నారు.

## జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

అలాగే వృత్తి నిర్వహణలో చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తామని తెలిపారు. వృత్తి నిర్వహణలో చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు నెలసరి పెన్షన్, తీవ్ర అనారోగ్యం, ప్రమాదాలకు గురై వృత్తి నిర్వహించలేని స్థితిలో ఉన్న జర్నలిస్టులకు శుక్రవారం నాడు నాంపల్లి లోని ప్రెస్ అకాడమీ కార్యాలయంలో చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ మండల, నియోజకవర్గ స్థాయిలో పని చేస్తున్న జర్నలిస్టులను ఆదుకోవడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. మంచిని మంచిగా, నిజాన్ని నిర్భయంగా సమాజనికి తెలియజేసే దాంట్లో ఎంతో మంది జర్నలిస్టులు ఆణిముత్యాలుగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. జర్నలిస్టు వృత్తిని నమ్ముకుని తన జీవితం మొత్తం ఆ వృత్తికే అంకితం అయినవాళ్ళు ఎంతోమంది ఉన్నారని అన్నారు. ఆనాటి ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన ప్రెస్ అకాడమీ భవనాన్ని చిన్న చిన్న మరమత్తులు పూర్తి చేసుకుని ఈ నెల చివరిలోగా ప్రారంభిస్తామని తెలిపారు. విడతల వారీగా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.42.00 కోట్లను ఫిక్సడ్ డిపాజిట్ చేసి, దానిపై వచ్చే వడ్డీని జర్నలిస్టుల సంక్షేమం కోసం అకాడమి ఖర్చు పెడుతుందని. జర్నలిస్టుల సంక్షేమానికి ఫిక్స్డ్ డిపాజిట్ పై వచ్చిన వడ్డీ ఆధారంగా ఇప్పటివరకు రూ.22 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు చెందిన 597 మందికి రూ.1,00,000/తో పాటు అయిదు సంవత్సరాల వరకు, నెలకు రూ.3000/ల చొప్పున పెన్షన్, వారి పిల్లలకు ట్యూషన్ ఫీజుల క్రింద 1 నుండి 10వ తరగతి వరకు చదివే పిల్లలకు నెలకు 1,000/ల చొప్పున గరిష్టంగా ఇద్దరికి అందించడం జరుగుతుంది. ఇప్పటి వరకు ఈ ఖాతాలో మొత్తం రూ.8,98,39,000/లు ఆర్థిక సహాయం అందించండం జరిగిందన్నారు. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామ రెడ్డి మాట్లాడుతూ.. ఈ సమాజంలో జర్నలిస్టు వృత్తి అత్యంత కీలకమైనదని తమ ప్రాణాలను లెక్క చేయకుండా సమాచారాన్ని ప్రజలకు అందిస్తున్నారని గడిచిన రెండు రోజులుగా రెండు దేశాల మధ్య ఏం జరుగుతుందో అన్న ఆతృతతో ఎదురుచూస్తున్న ప్రజలకు తమ ప్రాణాలను లెక్క చేయకుండా సమాచారాన్ని ప్రజలకు చేరవేస్తున్నారని కొనియాడారు. ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని జర్నలిస్టుల సంక్షేమానికి నిధులను పెంచాలని విజ్ఞప్తి చేశారు.

## స్లీపర్ సెల్స్‌పై డేగ కన్ను

అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. స్లీపర్ సెల్స్ హెల్ప్ లేకుండా ఇలాంటి దాడి చేయడం అసాధ్యమని భద్రతా వర్గాలు కూడా భావిస్తున్నాయి.అందుకు అనుగుణంగానే.. ఉగ్రవాదులు.. వారికి సహకరించినవారి ఇళ్లపై భారత ఆర్మీ ఇప్పటికే ఉక్కుపాదం మోపింది. ఇప్పుడు ఏకంగా.. ఆపరేషన్ సింధూర్‌తో POKలోని ఐదు ఉగ్ర స్థావరాలతోపాటు పాకిస్తాన్‌లోని నాలుగు టెర్రర్ క్యాంపులపై ఎయిర్ స్ట్రైక్ చేసి పాక్ ఉగ్రమూకల పీచమణిచింది. అయితే, గతంలో దేశంలో ఎక్కడ ఉగ్ర కుట్రలు బయటపడ్డా వాటికి సంబంధించిన లింకులు హైదరాబాద్‌లోని స్లీపర్ సెల్స్‌కు కనెక్ట్ అయిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది.ఒకవైపు మిస్ వరల్డ్ పోటీలు.. మరోవైపు వార్ ఇండికేషన్స్‌తో హైదరాబాద్‌పై తెలంగాణ ప్రభుత్వం స్పెషల్ ఫోకస్ పెట్టింది. ఆపరేషన్ సింధూర్, అనంతర పరిణామాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క సమీక్ష చేశారు. ప్రధానంగా.. ఎయిర్‌పోర్ట్‌లు, విదేశీ రాయబార కార్యాలయాల దగ్గర భద్రత పెంచాలన్నారు. హైదరాబాద్ సహా తెలంగాణ అంతటా నిఘా వ్యవస్థ పటిష్టానికి ఆదేశించారు. కేంద్ర రక్షణ రంగ సంస్థల దగ్గర మరింత భద్రత పెంచాలన్నారు. తెలంగాణ పర్యటనకు వచ్చిన టూరిస్టులకు తగిన రక్షణ కల్పించాలని స్పష్టం చేశారు.అలాగే.. అత్యవసర పరిస్థితి ఎదురైతే నిత్యావసరాలకు ఇబ్బంది లేకుండా ఆహార నిల్వలు తగినంత ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. డెడికేటెడ్ మానిటరింగ్‌తో ఎప్పటికప్పుడు రిపోర్ట్‌లు ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. తక్షణ నిర్ణయాలకు వీలుగా 24/7 అందుబాటులో అందుబాటులో ఉంటామని సీఎం, డిప్యూటీ సీఎం తెలిపారు. అటు.. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో నిఘా వ్యవస్థ పనితీరును సీఎం రేవంత్‌రెడ్డి పరిశీలించారు. హైదరాబాద్ నగరంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. మరోవైపు.. ఆపరేషన్ సింధూర్ తర్వాత పరిస్థితులు, సన్నద్ధతపై అన్ని జిల్లాల కలెక్టర్లతో సీఎం చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

# వ్యభిచార వృత్తి తప్ప !? ఓప్ప..!?



మన పురాణాల్లో ఇతిహాసాల్లో సెక్స్ ని నిర్లజ్జగా నిసిగ్గుగా బోధించే పద్ధతులు మన గ్రంథాల్లో ఉన్నప్పటికీ ఆధునిక నవీన యాంత్రిక జీవన విధానంలో సెక్స్ అంటే అది ఒక బూతు పదం అన్నట్టుగా మారిపోయి ఈనాటి తరంలో అనేక వాంఛలు రేకెత్తిచ్చేలా పరిస్థితులు మారిపోతున్నాయి. ఇంకోవైపు పాఠశాల విద్యా వ్యవస్థలో ఉన్నప్పుడే ఆడపిల్లలు పెద్ద పిల్లలుగా మారిపోయే పరిస్థితులు ఏర్పడుతున్న తరుణంలో వారిలో కామ కోరికలు కూడా విపరీతంగా పుట్టుకొస్తున్నాయి.



✍ కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్ (జయభేరి),
తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఎడిటోరియల్
జర్నలిస్ట్ అవార్డు గ్రహీత, కవి, గాయకుడు,
రచయిత, సామాజిక ఉద్యమకారులు

✍ జయభేరి, హైదరాబాద్ :


దేశ రాజకీయాల్లో కాదు ఆయా రాష్ట్ర రాజకీయాల్లో కూడా సెక్స్ రాకెట్స్ వ్యభిచార మూఠ గుట్టురట్టు అనే కథనాలు మనం ప్రతిరోజు చూస్తూనే ఉన్నాం....
వ్యభిచారం నిర్వహించే ముఠాలు నిర్వాహకులు బాగానే కాసులు సంపాదించుకుంటున్న వ్యభిచారంలో కూరుకుపోయిన మహిళల జీవితం పూర్తిగా నరకప్రాయంగా మారుతుంది. ఇది మా వృత్తి ఇది తప్ప మేము వేరే పని ఏమీ చేయలేము అని అమాయకంగా చెప్పే మహిళల మాటలు వింటే వారి జీవితాల్లో కష్టాలు కన్నీళ్లు తోడు అవుతూ పయనిస్తాయి. ఇదిలా ఉంటే ఇంకోవైపు సమాజంలో అత్యాచారాలు ఎక్కువైపోతున్న కొద్ది మగవారిలో కామం విచ్చలవిడిగా పెరిగి చిన్న పెద్ద తేడా లేకుండా అమాయకమైన చిన్నారులపై లైంగిక దాడికి దిగుతున్న ఎన్నో కేసులు మనం నిత్యం చూస్తున్నాం... ఇలాంటి వాటిని అన్నింటిని అరికట్టడానికి మేము ఎంతో కొంత సహాయం చేస్తున్న అంటూ వ్యభిచారం చేసే మహిళలు చెబుతున్న మాటలు చూస్తే కొండే తరుక్కుపోయే పరిస్థితి ఏర్పడుతుంది.
ఇంకోవైపు ట్రాన్ జెండర్స్ వాళ్లు కూడా మగవారిలో ఉన్న కామాన్ని తగ్గించడానికి మా వంతు ప్రయత్నం చేస్తున్నామని చెప్పుకొస్తున్నారు. నిజానికి వ్యభిచారం చేయడం తప్ప ఒప్పా అనే విషయాలు పక్కన పెడితే నిజానికి వ్యభిచారం చేసే మహిళల్లో వారు జీవన పరిస్థితిని మార్పు చేయగలిగితే వ్యభిచారాన్ని ఆపే ప్రయత్నం చేయొచ్చు. అంతమాత్రాన కాకుండా వారికి ఉపాధి అవకాశాలు కూడా కల్పించాలి. ఇదిలా ఉంటే వ్యభిచారం చేయించడానికి కొంతమంది మాఫియా లా తయారయ్యి అమాయకమైన ఆడపిల్లల్ని ఆ రొంపిలోకి దించేస్తున్నారు. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం మానవ అక్రమ రవాణా నువ్వు ఆపేసే విధంగా ఎన్నో చర్యలు తీసుకుంటున్న ఎక్కడో చోట మారుమూల పల్లెలో నుంచి పట్నానికి నగరాలకి అమ్మాయిల్ని సప్లై చేయడం అలవాటుగా మారిపోతుంది. దీనికి అంతటికి ప్రధాన కారణం సులువుగా డబ్బులు సంపాదించుకునే మార్గాన్ని ఎంచుకుంటున్న ఈనాటి యువతరం తమ నైపుణ్యాన్ని ప్రదర్శించుకోలేకపోతున్నారు. ప్రధాన కారణం అందుబాటులో ఉన్న వాటిని ఉపయోగించుకుంటూ వాటి ద్వారా అధిక మొత్తంలో కాసులను సంపాదించుకోవచ్చు అన్న స్వార్థపూరిత ఆలోచనలు వికృత రూపాన్ని దాలుస్తున్నాయి. ప్రతిరోజు జూబ్లీహిల్స్ బంజారాహిల్స్ లో వ్యభిచారముట గుట్టు రట్టు చేసిన పోలీసులు అనే కథనాలను ఎక్కడో చోట ప్రతిరోజు మనం చూస్తూనే ఉన్నాం...ఇలాంటి కేసులను ఒకసారి మనం మనసు మీదకు తెచ్చుకునే ఆలోచిస్తే వ్యభిచారం చేయడానికి వాళ్లకు మనసొప్పదు. ఎందుకంటే వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితి బాగోలేక భర్త చనిపోవడం లేకపోతే మద్యపానానికి వ్యసనం కావడం లేకపోతే అమ్మాయిలు చదువుకోవడానికి వేరే ఏదో ఒక అవసరానికి వేరే గత్యంతరం లేక మహిళలు వ్యభిచార వృత్తిలోకి దిగుతున్నారు. అంతేకాకుండా ఇతర ఏ ప్రభుత్వ ప్రైవేటు ఆఫీసుల్లో పని చేసిన ఈ సమాజం మహిళల పట్ల చూసే చూపు కామంతో మహిళల్లోని ప్రతి అంగాన్ని పరీక్షించి చూసే దుర్బుధితో ఉన్న మగ సమాజంలో బ్రతకడం కూడా కష్టమే అంటూ అలా బ్రతికే దానికంటే ఈ వృత్తిలోకి దిగి నాలుగు రాళ్లు సంపాదించుకుంటున్నాం మా పిల్లల చదివించుకుంటున్నాం అని గర్వంగా చెప్పుకొస్తున్నారు ఈ వృత్తిలోకి దిగిన మహిళలు...

**మన పురాణాల్లో ఇతిహాసాల్లో సెక్స్ ని నిర్లజ్జగా నిసిగ్గుగా బోధించే పద్ధతులు మన గ్రంథాల్లో ఉన్నప్పటికీ ఆధునిక నవీన యాంత్రిక జీవన విధానంలో సెక్స్ అంటే అది ఒక బూతు పదం అన్నట్టుగా మారిపోయి ఈనాటి తరంలో అనేక వాంఛలు రేకెత్తిచ్చేలా పరిస్థితులు మారిపోతున్నాయి. ఇంకోవైపు పాఠశాల విద్యా వ్యవస్థలో ఉన్నప్పుడే ఆడపిల్లలు పెద్ద పిల్లలుగా మారిపోయే పరిస్థితులు ఏర్పడుతున్న తరుణంలో వారిలో కామ కోరికలు కూడా విపరీతంగా పుట్టుకొస్తున్నాయి. దీనికి తోడు చేతిలో సెల్ఫోన్ కావలసినంత ఇంటర్నెట్ ఫ్రీగా దొరుకుతున్నందున పిల్లల్లో వచ్చే మార్పు అనుగుణంగా వారిలో చెడు ఆలోచనలు రేకెత్తుతున్నాయి... కార్పొరేట్ వ్యవస్థలో భార్యాభర్తలు ఇద్దరు పని చేస్తే కానీ కుటుంబం నడవని పరిస్థితుల్లో పిల్లలు సెల్ఫోన్ పట్టుకొని ఏం చేస్తున్నారు? ఏంటి అనేది చూడకుండా పని ఒత్తిడిలో పడిపోయే తల్లిదండ్రులు ఉన్న నేటి సమాజంలో ఈనాటి యుక్త వయసులో ఉన్న ఆడపిల్లల్లో హార్మోన్స్ ప్రభావం వల్ల శరీరం పెరుగుతుందే కానీ బుద్ధి పెరగకుండా కామ కోరికల వైపు తమ జీవితాలను బలి పెడుతున్నారు... ఒకవైపు ఈ వృత్తిని ప్రేరేపించే విధంగా భాగ్యనగరంలో ఎక్కడపడితే అక్కడ పంపులు ఓయో రూమ్స్ ఇలా గల్లీకొకటి కనిపిస్తున్న తరుణంలో అందుబాటులో ఉన్న వాళ్ళు ఎంచక్కా తమ పనిని కొనసాగించుకుంటూనే ఉన్నారు...**

వ్యభిచార వృత్తి కొందరికి తప్పుడు మార్గం అనిపించవచ్చు. కానీ అది వారికి జీవన వృత్తిగా మారిపోయే పరిస్థితి వారి జీవితాల్లో కనిపిస్తోంది. ఇలాంటి వారికి ప్రభుత్వం వారిని గుర్తించి ఆ వృత్తి నుంచి విముక్తుల్ని చేసేలా ఇప్పటికే చాలా కార్యక్రమాలు చేస్తున్న ఇంకా మరికొంత బడ్జెట్ మీటింగ్ లో వారికి తగిన బడ్జెట్ ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పించి సమాజంలో వారికి గౌరవాన్ని సముచిత స్థానాన్ని కల్పించే అత్యవసరం ఇప్పుడు ఉంది... అలాగే సెక్స్ అంటే అది ఒక బూతు పదం కాదు మన జీవితంలో ఒక భాగం అని సాధారణంగా ప్రతి ఒక్కరూ మాట్లాడుకునేలా పాఠ్యపుస్తకాల్లో పిల్లలకి ఒక సెలబస్ గా చేర్చాలని ఆలోచన కూడా వస్తున్నప్పటికీ ప్రస్తుతం దాన్ని ఇంకా అందుబాటులోకి తీసుకురాలేదు.. సెక్స్ అనగానే ఆడపిల్లలు ఎక్కడ లేని సిగ్గు తన్నుకొస్తుంది కానీ సమాజంలో జరిగే అఘాయిత్యాలకు ఆకృత్యాలకు పునాది వేసేది వారి మూర్ఖపు ఆలోచనలే.... ఇతర దేశాల నుంచి యువతులను రప్పించుకొని వారిద్వారా రకరకాల పేర్లతో కస్టమర్లకు అందిస్తున్న వారు లేకపోలేదు... ఇలాంటి వారు కూడా ఎక్కువ అవుతుండడం రోజురోజు ఈ సమస్య జటిలంగా కనిపిస్తోంది. ఈజీగా డబ్బు సంపాదించుకోవడం అంటే ఇలాంటి వృత్తినే ఎంచుకోవాలి అని కొందరు ఒకవైపు ఉంటే ఇంకో వైపు అవసరం కోసం అవసరాల కోసం ఈ వృత్తిలోకి తెలియకుండానే దిగిపోతున్నారు జీవితాలను బలి పెట్టుకుంటున్నారు. ఇలాంటి వారిని ప్రభుత్వం గుర్తించి వారికి ఉపాధి అవకాశాలతో పాటు విద్య అవకాశాలు కూడా పెంపొందించే ప్రయత్నం చేయాలి.

అన్ని సామాజిక మాధ్యమాల్లో పాఠ్యపుస్తకాల్లో సెక్స్ పై అవగాహన పెంచే కార్యక్రమాలకు శ్రీకారం చుడుతూ పిల్లలకు సరైన పద్ధతిలో బోధించే బోధన ఇప్పటి సమాజానికి చాలా అవసరం.. ఇతర దేశాల్లో చూసుకుంటే మనదేశంలో సాంప్రదాయం పద్ధతులు అంటూ కొన్ని కట్టుబాట్లు ఉన్న, అత్యాచారాలు మానభంగాలు ఇలాంటివి జరుగుతున్నప్పుడు మనకి మనం ఒకసారి ప్రశ్న వేసుకోవాలి. ఆ ఘటన జరిగింది అని తెలుసుకోవడం ఒక విధంగా ఇబ్బందికరమనిపిస్తే, అసలు ఎందుకు ఇలాంటి ఆకృత్యాలకు వడిగడుతున్నారు అనే కోణంలో కూడా సమస్యల పరిష్కారానికి ఆలోచించే మార్గం కూడా మనకు కనిపిస్తోంది. సమస్యను అప్పటికప్పుడు పొంచి వేయడం కంటే ఆ సమస్య రాకుండా దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం ఇప్పటినుంచి మనం ఒక పటిష్ట పునాదిని ఏర్పరుచుకోవాలి.
అక్రమ సంబంధాలు వ్యభిచారాలు వేశ్య గృహాలు ఇప్పటికంటే పురాతన కాలంలోనే ఎక్కువగా ఉన్నప్పటికీ వాటిని గుప్తంగా ఉంచే ప్రయత్నం చేశారు. కామ సూత్ర లాంటి ఎన్నో సెక్స్ పై అవగాహన పెంచే పుస్తక బాండగారం భారతదేశానికి ఉన్నప్పటి నుంచి ఇలాంటి చెడు ఆలోచనలకు ఎక్కడ తావు ఉండేది కాదు. కానీ విజ్ఞానం పెరుగుతున్న కొద్దీ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం రోజురోజుకీ అంతకంతకు అభివృద్ధి చెందుతున్న మనిషి ఉంచిత స్వభావంతో కృంగిపోతున్నాడు.. క్షణికావేశాలకు లోనై తమ జీవితాలను బలి పెట్టుకుంటున్నారు. ఇది సరైన పద్ధతి కాదు. వ్యభిచారం చేసే మహిళలను గుర్తించి వారికి ప్రభుత్వం ఉపాధి అవకాశాలు కల్పించాలి. ఇలాంటి ముఠాలను నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకొని చట్టరీత్య వారిని శిక్షించాలి.. చిన్నపిల్లలపై ముసలి వాళ్లపై అత్యాచారాలు జరిగే ఘోరాలను ఆపడానికి చిన్నప్పటి నుంచే పిల్లలకు సెక్స్ మీద అవగాహన సరైన ఆలోచన కలిగించే బోధన పద్ధతిని మనం అందిస్తే వారిలో ఈ భీతి అనేది కనిపించకుండా ధైర్యంగా సమస్యను ఎదుర్కొంటారు. మానవ జీవన విధానం ఎలా మొదలవుతుంది ఎలా అంతం అవుతుంది అనే నగ్న సత్యాన్ని తెలుసుకుంటారు... అలా వాస్తవ సంగతులు తెలుసుకుంటే భవిష్యత్తులో వాళ్ళు తప్పు చేస్తే ఏ విధంగా దానికి పర్యావసనం ఉంటుంది అనే ఆలోచన కూడా వారికి వస్తుంది. దీనివల్ల తప్పు చేయాలంటే భయపడతారు. చట్టం శిక్షించే శిక్ష కూడా చాలా కఠినంగా ఉంటుంది. అనిలోతైన విషయాలు అధ్యయనం చేస్తే వారిలో ఇలాంటి ఆలోచన రాకుండా ఉంటుంది..

## జై జవాన్ జై కిసాన్



నా పేరు అల్లి సైదులు S/o రామచంద్రు, ఇటుకుల పహాడ్ గ్రామం, శాలిగౌరారం మండలం, నల్లగొండ జిల్లా, మా ఇంట్లోనే ముగ్గురం అన్నదమ్ములం ఇడియన్ ఆర్మీలో జాయిన్ అయినాము. నేను ఆర్మీలో 25 Feb 1998 లో జాయిన్ అయినాను. 31 Mar 2014 లో నాయక్ ర్యాంక్ లో రిటైర్మెంట్ తీసుకున్నాను. జమ్మూకాశ్మీర్ (OP రక్షక్ & OP సురక్ష), పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, మధ్య ప్రదేశ్, హర్యానా, రాజస్థాన్, ఢిల్లీ మరియు సికింద్రాబాద్ లో విధులు నిర్వహించాను. 1999 లో కార్గిల్ వార్ (OP విజయ్), 20012002 (OP పరాక్రమ) లో పాల్గొన్నాను. రిటైర్మెంట్ అయినాక, వ్యవసాయం చేసుకుంటూ 2019 లో గ్రామ మొదటి పౌరుడిగా ఎన్నికై (సర్పంచ్)గా 5 సంవత్సరాలపాటు గ్రామానికి నా వంతు సేవలందించాను. 22/4/2025న పహల్గాం లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి దిగ్భ్రాంతికరం, హేయ మైన చర్య ఇటువంటి దొంగ దెబ్బతో భారతీయుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేరు. ఈ చర్యకు తగిన మూల్యం పాకిస్థాన్ త్వరలోనే చెల్లించక తప్పదు. మాజీ సైనికుడిగా, పహల్గాం దాడిలో మరణించిన వారి యొక్క కుటుంబాలకు నా సానుభూతి తెలియజేస్తున్నాను. భారత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చాలా గొప్పది. భారతీయుడు అనే ప్రతి ఒక్కరు ఆపరేషన్ సింధూర్ కు మద్దతు ఇవ్వాలి ఈ విషయాన్ని రాజకీయాలకు కులమతాలకు అతీతంగా దేశరక్షణ కోసం భారతీయులందరి ఆత్మాభిమానం కోసం అందరం కలిసికట్టుగా ఉండాలి. ఇండియన్ ఆర్మీ మమ్మల్ని ఈ యొక్క ఆపరేషన్ లో పాల్గొనాలి అని పిలుపునిస్తే చాలు నేను కూడా ఈ ఆపరేషన్ లో పాల్గొనటానికి నా వంతు సేవ చేయడానికి రెడీగా ఉన్నాను. జై హింద్...

**..మీ అల్లి సైదులు,** మాజీ ఆర్మీ, మాజీ సర్పంచ్

## ఎల్ ఆర్ ఎస్ తో 200 కోట్ల పైగా ఆదాయం

ఇటీవల పెంచిన మూడు రోజుల గడువు కూడా ముగియడంతో ఇక నుంచి ఎల్ఆర్ఎస్ ఫీజులపై రాయితీ ఉండదని అధికారులు స్పష్టం చేశారు. ఎల్ఆర్ఎస్ గడువు ముగిసినా సరే.. సమస్యలు మాత్రం అలానే ఉన్నాయి. కొందరు ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించి రెండు నెలలు గడిచినా ప్రొసీడింగ్స్ ఇంకా పూర్తి కాలేదు. దాంతో నెలల నుంచి ప్రొసీడింగ్స్ కోసం ఇంకా ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొని ఉందిన. అయితే ఉన్నతస్థాయిలో.. హెచ్ఎండీఏ, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల సిబ్బంది మధ్య సమన్వయం లేకపోవడంతో ఇప్పటికీ ఎల్ 1 అనుమతుల్లో జాప్యం కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.ఎల్ఆర్ఎస్ ప్రారంభమైనప్పటి నుంచి గడువు ముగిసే వరకు హెచ్ఎండీఏ పరిధిలో సుమారు 70 వేల మందిపైనే రుసుము చెల్లించగా...కేవలం 4 వేల వరకు మాత్రమే ప్రొసీడింగ్స్ జారీ చేశారు.
రుసుము చెల్లించిన దరఖాస్తులకు సంబంధించిన వివరాలను తొలుత క్షేత్రస్థాయిలో (ఎల్ 1 క్లియరెన్సు) పరిశీలిస్తారు. ప్రారంభంలో రెవెన్యూ నుంచి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, ఇరిగేషన్ నుంచి ఏఈ, తర్వాత హెచ్ఎండీఏ నుంచి జేపీవో లేదా ఏపీవో పరిశీలించి నివేదికను అనుమతులకు పంపిస్తారు. అయితే ఇప్పటికే ఎల్ 1 తనిఖీలు పూర్తయినా.. ప్రొసీడింగ్స్ ముందుకు కదలడం లేదు. ఇందు కోసం చాలామంది హెచ్ఎండీఏ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఫీజు చెల్లించిన వారందరికీ నెల రోజుల్లో ప్రొసీడింగ్స్ జారీ చేస్తామని అధికారులు చెబుతున్నారు.వాస్తవానికి ఎల్ఆర్ఎస్ గడువు.. మార్చి 31కే ముగిసింది. అయితే అప్పటికి కూడా చాలా మంది ఎల్ఆర్ఎస్ చేయించుకోకపోవడంతో ప్రభుత్వం మరో గడువు ఇచ్చింది. ఏప్రిల్ 30 వరకు ఎల్ఆర్ఎస్ గడువు పెంచారు. మేనెల ప్రారంభం నాటికి గడువు ముగిసినా.. ఇంకా కొంతమంది మిగిలే ఉన్నారు. అందుకే.. ప్రభుత్వం మరో 3 రోజులు ఛాన్స్ ఇచ్చింది. ఇప్పటి వరకు 25 శాతం రాయితీతో ఎల్ఆర్ఎస్ చేయించుకునే అవకాశం ఉండేది. ఇప్పుడు గడువు ముగియడంతో.. రాయితీ వర్తించదు.ప్రభుత్వం అధికారికంగా లేని లేఅవుట్లను అధికారికంగా మార్చేందుకు తెచ్చిన స్కీమే ఎల్ఆర్ఎస్. అలాంటి భూములు ఉన్నవారు.. ఆ భూములకు పక్కా లెక్కలు రాయించుకొని, వాటిని చట్టబద్ధంగా పొందుతారు. అలా పొందేందుకు బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలోనే.. అనగా 2020లో ఈ ఎల్ఆర్ఎస్ స్కీమ్ వచ్చింది.

# అంబటి రాయుడుకు వార్నింగ్

**జయభేరి, హైదరాబాద్, మే 9:**

భారత్, పాకిస్థాన్ మధ్య భీకర దాడులు జరుగుతున్నాయి. పహల్గాం ఉగ్రదాడికి కౌంటర్‌గా భారత్ ఆపరేషన్ సిందూర్‌తో ప్రతీకారం తీర్చుకోగా.. ఆపరేషన్ సిందూర్‌కు కౌంటర్‌గా భారత్ పై పాక్ దాడులకు పాల్పడింది. పాక్ దాడులను భారత త్రివిధ దళాలు ఎక్కడికక్కడ తిప్పికొట్టాయి. ప్రాణాలు ఫణంగా భారత జవాన్లు వీరోచితంగా పోరాడుతున్నారు. ఈ క్రమంలో భారత జవాన్ల ధీరత్వాన్ని యావత్ దేశమే కొనియాడుతోంది. జవాన్ల ధైర్యసాహసాలను పలువురు సినీ, రాజకీయ, క్రీడా ప్రముఖులు ప్రశంసిస్తున్నారు. ఈ క్రమంలో టీమిండియా మాజీ క్రికెటర్ అంబటి రాయుడు చేసిన ట్వీట్ తీవ్ర వివాదస్పదంగా మారింది. పాక్ దాడులకు భారత్ అంతే ధీటుగా సమాధానం ఇస్తోన్న వేళ.. 'కన్నుకు కన్ను సమాధానం కాదు' అంటూ రాయుడు చేసిన ట్వీట్ దుమారం రేపుతోంది.

'కన్నుకు కన్ను తీసుకుంటే ప్రపంచమంతా గుడ్డిదవుతుంది' అని రాయుడి చేసిన ట్వీట్‌పై నెటిజన్లు తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నారు. ఇదిలా ఉండగానే.. ''న్యాయం జరగాలి కానీ మానవత్వాన్ని మరచిపోకూడదు. దేశాన్ని ప్రేమిస్తున్నప్పటికీ గుండెల్లో దయ ఉండాలి'' అని మరో ట్వీట్ చేసి అగ్నికి ఆజ్యం పోశాడు.

రాయుడు ట్వీట్లు చూసి ఆగ్రహంతో రగిలిపోతున్న నెటిజన్లు.. అమాయకుల ప్రాణాలను పొట్టనబెట్టుకుంటున్న ఉగ్రవాదులపై జాలి, దయ ఏంటంటూ మండిపడుతున్నారు. నరరూప రాక్షసులు ఉగ్రవాదులపై జాలి, దయ చూపిస్తూ.. సైనికుల త్యాగాలను కించపర్చేలా మాట్లాడుతోన్న అంబటి రాయుడిపై నెటిజన్లు దుమ్మెత్తిపోస్తున్నారు. 'ఒరేయ్ అంబటి రాయుడు.. నువ్వు పాకిస్తాన్ వెళ్లిపో' అని కొందరు.. 'వీడిని జనసేన నుంచి తరిమేయండి పవన్ కల్యాణ్' అని ఇంకొందరు కామెంట్లతో విరుచుకుపడుతున్నారు. ఎప్పుడో ఏదో ఒక ఇష్యూతో వార్తల్లో ఉండటం రాయుడికి అలవాటేనని కొందరు ఎద్దేవా చేస్తున్నారు. కాగా, క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్న తర్వాత అంబటి రాయుడు పాలిటిక్స్ లోకి ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ స్థాపించిన జనసేన పార్టీలో ప్రస్తుతం రాయుడు కొనసాగుతున్నాడు.



పాకిస్థాన్ దుష్ట పన్నాగాలపై భారతదేశం ఘాటుగా స్పందిస్తున్న వేళ రాయుడు, "కన్నుకు కన్ను అంటే ప్రపంచమంతా అంధకారమవుతుంది." అని ట్వీట్ చేశాడు. ఆయన పోస్టుపై నెటిజన్లు ఫైర్ అయ్యారు. ఒక నెటిజన్ వెంటనే ట్వీట్‌ను తొలగించమని కోరాడు.

మరొకరు, మనం అలా అనుకుంటున్నంత వరకు మన రెండు కళ్ళు పోతాయని అన్నారు.వివాదం పెరుగుతున్న విషయాన్ని గమనించిన రాయుడు మరో పోస్ట్ చేసి నష్ట నివారణకు ప్రయత్నించాడు. ఆయన రాశారు''జమ్మూ కాశ్మీర్, పంజాబ్, భారత సరిహద్దులోని ఇతర ప్రాంతాలలో అందరి భద్రత, శాంతి కోసం ప్రార్థన చేస్తున్నాను. దీనితో ప్రభావితమైన ప్రతి ఒక్కరికి బలాన్ని, భద్రతను , త్వరితగతిన కోలుకునే శక్తి ఇవ్వాలాని ఆశిస్తున్నాను.

జై హింద్.'' అని పోస్టు చేశాడు. ఏప్రిల్ 22న పహల్గాంలో పాకిస్తాన్ ఉగ్రవాదులు 26 నిర్దోషులను చంపారు. దీనికి ప్రతిగానే భారతదేశం, పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద కేంద్రాలపై దాడి చేసింది. మొత్తం 9 ఎయిర్ స్ట్రైక్‌లు చేసింది. ఈ ఎయిర్ స్ట్రైక్‌లో పాకిస్తాన్‌లోని ఉగ్రవాద కేంద్రాలను నాశనం అయ్యాయి. అప్పటి నుంచి పాకిస్తాన్ ఆగ్రహంతో ఊగిపోతోంది. ఏదోలా భారత్‌ను దెబ్బతీయాలని విఫలయత్నం చేస్తోంది. పాకిస్థాన్ చేస్తున్న అన్ని దుస్సాహసాలను భారత్ విజయవంతంగా తిప్పికొడుతోంది.



# అర్హులైన జర్నలిస్టులందరికీ తెల్ల రేషన్ కార్డులు

- టీయూడబ్ల్యూజే వినతిపై మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి హామీ

**జయభేరి, హైదరాబాద్ :**


రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ తెల్ల రేషన్ కార్డులను జారీ చేసేందుకు సత్వర చర్యలు చేపడతామని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తం కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. దీనస్థితిలో జీవితాలు కొనసాగిస్తున్న జర్నలిస్టులకు తెల్ల రేషన్ కార్డులను అందించాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీ శుక్రవారం నాడు మంత్రిని కోరారు. గతంలో వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం జర్నలిస్టులకు తెల్ల రేషన్ కార్డుల జారీకి ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసిందని ఆయన గుర్తు చేశారు. ఈ విషయంలో మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ తగు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

# నూతన వదువరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



**జయభేరి, కొండమల్లెపల్లి :**

కొండమల్లేపల్లి మండలం గుడి తండాకు చెందిన ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు నేనావత్ రాంబాబు నాయక్ కుమారుడు అఖిల్ బాబు లావణ్య ల వివాహం కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ,MLA పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ MLA కిశోర్ కుమార్ పాల్గొని నూతన వదువరులను ఆశీర్వదించారు. ఆయన పలువురు బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.



# పాకిస్తాన్ ప్రధాని పరార్..?

**జయభేరి, ఇస్లామాబాద్, మే 9:**

భారత్ దెబ్బకు పాకిస్థాన్ చేతులు ఎత్తేసింది. ఆ దేశ రాజధాని ఇస్లామాబాద్ తుక్కుతుక్కు అయినట్టు సమాచారం. ఈ దాడులను తట్టుకోలేక భారత్‌ను ఎదుర్కోలేక పాకిస్థాన్ ప్రధానమంత్రి షాబాజ్ షరీఫ్ దేశం విడిచి పోరిపోవడానికి సిద్ధమవుతున్నట్టు సమాచారం. ప్రత్యేక చార్టెడ్ ఫ్లైట్‌లో దేశం విడిచి వెళ్లిపోయేందుకు ఆయనకు సహాయక సిబ్బంది హెల్ప్ చేస్తున్నట్టు పాకిస్థాన్ నుంచి వార్తలు వస్తున్నాయి. జమ్మూ కాశ్మీర్, పంజాబ్, రాజస్థాన్‌లలో పాకిస్తాన్ చేసిన క్షిపణి, డ్రోన్ దాడులను భారతదేశం భగ్నం చేసింది. దీని తరువాత, భారతదేశం కూడా ప్రతీకారం తీర్చుకునేందుకు లాహోర్, కరాచీతో సహా అనేక ప్రదేశాలలో డ్రోన్ దాడులను నిర్వహించింది. భారతదేశ ప్రతీకార చర్యతో భయపడి PAK మరోసారి అబద్ధాలు చెప్పింది.ఇస్లామాబాద్‌లో, పాకిస్తాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఒక పత్రికా ప్రకటన విడుదల చేస్తూ, పాకిస్తాన్ పఠాన్‌కోట్, జైసల్మేర్, శ్రీనగర్‌లపై దాడి చేసిందని ఆరోపిస్తూ భారత మీడియా ప్రచారం చేసిన నిరాధారమైన, బాధ్యతారహిత ఆరోపణలను పాకిస్తాన్ ప్రభుత్వం పూర్తిగా తిరస్కరిస్తోందన్నారు. ఈ వాదనలు పూర్తిగా నిరాధారమైనవి, రాజకీయంగా ప్రేరేపితమైనవిగా చెబుతోంది. పాకిస్తాన్‌ను కించపరిచే లక్ష్యంతో నిరాధారమైన ప్రచార చేస్తున్నారని ఆరోపిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలు భారతదేశాన్ని ఒప్పించి సంయమనం పాటించేలా సలహా ఇవ్వాలని విజ్ఞప్తి చేసింది.పాకిస్తాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ఒక ప్రకటనలో, ఎటువంటి విశ్వసనీయ దర్యాప్తు లేకుండా పాకిస్తాన్‌పై పదేపదే ఆరోపణలు చేయడం దురాక్రమణకు ఒక సాకు మాత్రమేనని అంటోంది. తమ ప్రాంతాన్ని మరింత అస్థిరపరచడానికి ఉద్దేశపూర్వక వ్యూహాన్ని పన్నుతున్నట్టు ఆరోపిస్తోంది. ఇటువంటి చర్యలు శాంతికి, ముప్పు కలిగించడమే కాకుండా, రాజకీయ, సైనిక ప్రయోజనాల కోసం తప్పుడు సమాచారాన్ని ఉపయోగించుకోవాలనే కోరికను కూడా ప్రతిబింబిస్తాయి అని ఏడుస్తోంది. ఈ ప్రమాదకరమైన ప్రవర్తనపై అంతర్జాతీయ సమాజం దృష్టి పెట్టాలని, భారతదేశం సంయమనం పాటించి బాధ్యత వహించాలని కోరుతున్నామని పాకిస్తాన్ తెలిపింది. తప్పుడు సాకుతో ఏదైనా చేస్తే పూర్తి సన్నద్ధతో ఎదుర్కోంటామని గాంభీర్యానికి పోతోంది. పాకిస్తాన్ అప్రమత్తంగా ఉందని, శాంతికి కట్టుబడి ఉందని, కానీ రెచ్చగొట్టడానికి, బెదిరించడానికి లేదా తప్పుదారి పట్టించడానికి చేసే ప్రయత్నాలకు భయపడదని ఆయన అన్నారు. దురాక్రమణ చర్యలకు ప్రతిస్పందించే హక్కు పాకిస్తాన్‌కు ఉందని ఈ ఆరోపణలను తీవ్రంగా తిరస్కరించామమన్నారు.

# ముగ్గురు పోలీసులకు మంత్రి సీతక్క నివాళులు

**జయభేరి, వరంగల్:**

ములుగు జిల్లా వాజేడులో మందుపాతర పేలుళ్లలో మరణించిన ముగ్గురు పోలీసులకి మంత్రి సీతక్క ఘన నివాళులు అర్పించారు. వరంగల్ జిల్లా కేంద్రంలో వారి మృతదేహాలను సందర్శించి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారుప. మరణించిన పోలీసుల కుటుంబాలను ఓదార్చారు మంత్రి సీతక్క.

# యుద్ధ వీరుడికి ఘన నివాళి

- అయుష్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో కరాటే విద్యార్థుల ర్యాలీ

**జయభేరి, దేవరకొండ :**

భారతదేశం, పాకిస్తాన్ మధ్య జరిగిన ఘర్షణలో శత్రువులతో పోరాడి వీర మరణం పొందిన మన దేశ వీరుడు మురళి నాయక్ స్మరణార్థంగా, ఆయన సేవలకు గౌరవం తెలిపే విధంగా అయుష్ కరాటే అకాడమీ విద్యార్థులు ఘన నివాళుల ర్యాలీ నిర్వహించారు.

ఈ ర్యాలీ దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనం నుండి ప్రారంభమై, డిండి రోడ్డువరకు సాగింది వందలాది మంది కరాటే విద్యార్థులు దేశభక్తి నినాదాలతో, జాతీయ పతాకాలు పట్టుకుని పాల్గొన్నారు. విద్యార్థులు దేశం కోసం ప్రాణాలు అర్పించిన సైనికుల గొప్పతనాన్ని స్మరించుకుంటూ, యువతలో దేశభక్తి, సేవా భావాన్ని పెంపొందించే లక్ష్యంతో ఈ ర్యాలీ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మాస్టర్ చైతన్య నేతృత్వం వహించారు.ఆయన మాట్లాడుతూ, "మన దేశాన్ని రక్షించేందుకు ప్రాణాలు అర్పించిన సైనికుల సేవలను గుర్తుంచుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత. ఈ ర్యాలీ ద్వారా మన విద్యార్థులకు దేశభక్తి గాఢంగా బోధింప చేయగలిగాం,"అని అన్నారు.




ఈ సందర్భంగా పలువురు స్థానిక ప్రముఖులు, తల్లిదండ్రులు, పౌరులు పాల్గొని మురళి నాయక్ కి నివాళులు అర్పించారు. దేశానికి వీరంగా పోరాడిన సైనికుల స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని ప్రతినబూనారు.

# దేశం కోసం వీర మరణం

మురళి నాయక్ కు ఘన నివాళులు



**జయభేరి, దేవరకొండ :**

భారత్ పాకిస్తాన్ మధ్య జరిగిన యుద్ధంలో దేశం కోసం వీర మరణం పొందిన మురళి నాయక్ కు ఇవే మా ఘన నివాళులు జనసేన పార్టీ ఇంచార్జ్ సేవలాల్ బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షులు బంజారా సినీ హీరో కోర్ర చందు నాయక్. దేవరకొండ నియోజకవర్గం నిన్న రాత్రి పాకిస్తాన్ భారత్ మధ్య జరిగిన యుద్ధంలో దేశం కోసం వీరమరణం పొందిన సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం పుట్టగుండ్లపల్లి తండా శ్రీరాం నాయక్ కుమారుడు మురళి నాయక్ మన దేశం కోసం వీరామరణం పొందారు వారి పవిత్ర ఆత్మకు శాంతి ఇస్తూ సద్గతిని పొందాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతినీ తెలియజేస్తూ మన జాతి వీర సైనికుడు మురళి నాయక్ మనస్ఫూర్తిగా శ్రద్ధాంజలి ఘటిద్దాం అని అన్నారు.

# వేసవి నృత్య శిక్షణ శిబిరం

- దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ డ్యాన్స్ స్పోర్ట్ అసోసియేషన్ నల్లగొండ జిల్లా

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనమునందు వేసవి శిక్షణ శిబిరాన్ని అధ్యక్షుడు NVT, తెలంగాణ డాన్స్ పోర్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పాతనబోయిన శేఖర్ , జిల్లా గౌరవ అధ్యక్షులు క్రాంతి మాస్టర్ ,సభ్యులతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించినారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తేజంగా ఉల్లాసంగా ఉండడానికి మానసిక ఒత్తిడి తగ్గించడానికి డాన్స్ ఉపయోగపడుతుందని అన్నారు. కార్డియో డాన్స్ హృదయ స్పందన రేటును పెంచడం, ఊపిరితిత్తుల పనితీరును మెరుగుపరుస్తుంది, గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది అని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ప్రతిరోజు సాయంత్రం 5 గంటలకు క్లాసులు ప్రారంభమవుతాయని అన్నారు. నెల రోజుల పాటు దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనమునందు. పేరిణి, కూచిపూడి, జానపదం, వెస్ట్రన్ డాన్స్ ఫిట్నెస్ తరగతులు కార్డియో డ్యాన్స్, జాజర్ సైజ్, జుంబా, హిప్ హాప్ లలో శిక్షణ ఇవ్వబడును ఈ యొక్క శిక్షణా తరగతులు క్రాంతి మాస్టర్, రాము మాస్టర్ ల ఆధ్వర్యంలో నిర్వహించబడును. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, భాస్కర్ రెడ్డి, శ్రీను, ఖాజా ,జిల్లా అధ్యక్షులు పాతనబోయిన శేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కలకొండ రాము, నల్ల నరసింహ, పులి కంటి భాస్కర్ ,కరాటే మాస్టర్ చైతన్య, డాన్స్ మాస్టర్లు బాబి, జగన్, సాయి, ప్రభ, జై చరణ్, సురేష్ ,శ్రీను, సన్నీ, రాజ్ కుమార్ ,మల్లేష్, జమీర్, బాబా, చిన్నారులు క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.




# వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ ఇంటర్నేషనల్

- రాములపల్లి చిరుతల భజన కళాకారులు









**జయభేరి, సైదాపూర్ :**

కరీంనగర్ కళాభారతి లో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి ప్రపంచ రికార్డ్ కొరకు నిర్వీరమంగా దాదాపు ఎనమిది గంటల చిరుతల భజన కార్యక్రమంలో సైదాపూర్ మండలం రాములపల్లి గ్రామానికి చెందిన శివరామకృష్ణ చిరుతల మరియు మణికంఠ మహిళా భజన మండలి 40 మంది కళాకారులు పాల్గొని తమ యొక్క కళప్రదర్శనను ప్రదర్శించందమైనది. అనంతరం ఇండియా వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ ఇంటర్ నేషనల్ కో ఆర్డినేటర్ బింగి నరేందర్ నమోదైనట్లు ప్రకటించి సుడ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి RDO మహేశ్వర్, చేతుల మీదుగా సర్టిఫికెట్స్ అందజేయడమైనది. భజన టీం ఆర్గనైజేర్ కందుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రాచీన, గ్రామీణ కళారుపామైనా చిరుతల భజనను ప్రపంచ గుర్తింపు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ లో నమోదు కావడం అదృష్టంగా భావిస్తున్నాము. కార్యక్రమ నిర్వాహకులకు వండర్ బుక్ రికార్డ్ వారికీ కృతజ్ఞతలు తెలియజేసారు.

# సాక్షి ఎడిటర్ ఇంట్లో సోదాలకు నిరసనగా ఎమ్మార్వో కి వినతి

**జయభేరి, పరవాడ :**



సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి ఇంట్లో సోదాలకు నిరసనగా శుక్రవారం పరవాడ తాసిల్దారు కార్యాలయంలో ఎమ్మార్వో అంబేద్కర్ ని పరవాడ న్యూ ప్రెస్ క్లబ్ సభ్యులు కలిసి వినతిపత్రం అందజేశారు.కూటిమి ప్రభుత్వ అక్రమాలు అవినీతిని సాక్షి పత్రిక వెలుగులోకి తీసుకు వస్తున్నాదన్న అక్కసు, కక్ష తో పోలీసులతో భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు.ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఈ చర్యలకు దిగినట్లు పాత్రికేయ సంఘాలు భావిస్తున్నారని అన్నారు.ఈ చర్యలు ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమన్నారు.వెంటనే ఇటువంటి చర్యలను నిలిపివేయాలని భవిష్యత్తులో ఈ తరహా పద్ధతి జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏపీడబ్ల్యూజేఎఫ్ పరవాడ న్యూ ప్రెస్ క్లబ్ యూనిట్ సభ్యులు ఎమ్మార్వో అంబేద్కర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పరవాడ న్యూ ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ లాలం కృష్ణారావు, సెక్రయిటరీ పైలా సన్యాసి నాయుడు, గౌరవ అధ్యక్షులు పరవాడ జగదీశ్వరరావు, కసిరెడ్డి రాజు, పైల ఆక్కు నాయుడు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రెసిడెంట్ రెడ్డి గోపి, పైల రామారావు,రెడ్డి శేఖర్, విందుల మోహన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మేడ్ ఫర్ ఇండియా సైన్యానికి విజయ్ దేవరకొండ విరాళం



నటుడిగా సామాజిక బాధ్యతతో వ్యవహరిస్తూ సేవా, దాతృత్వ కార్యక్రమాలకు ఎప్పుడూ ముందుంటారు అగ్ర హీరో విజయ్‌దేవరకొండ. కరోనాతో పాటు వివిధ విపత్తుల సమయంలో ఆయన ఆపన్నులకు అండగా నిలిచిన విషయం తెలిసిందే. తాజాగా 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో భారత సైన్యానికి విరాళం ప్రకటించారు విజయ్ దేవరకొండ. తన క్లాత్ బ్రాండ్ రౌడీవేర్ సేల్స్‌లో వచ్చే లాభాల్లో కొంత వాటాను ఇండియన్ ఆర్మీకి విరాళంగా ఇవ్వబోతున్నట్లు వెల్లడించారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ 'మేడ్ ఇన్ ఇండియా మాత్రమే కాదు..మేడ్ ఫర్ ఇండియా' అంటూ పోస్ట్ పెట్టారు విజయ్ దేవరకొండ.

**పుట్టిన రోజు సర్‌ప్రైజెస్..**

విజయ్ దేవరకొండ ప్రస్తుతం వరుస పాన్ ఇండియా సినిమాలతో బిజీగా ఉన్నారు. శుక్రవారం ఆయన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన సినిమాలకు సంబంధించిన తాజా అప్‌డేట్స్‌ను వెల్లడించారు. 'కింగ్‌డమ్' సినిమా తాలూకు పోస్టర్‌ను చిత్ర నిర్మాత సూర్యదేవర నాగవంశీ తన ట్విట్టర్ ఖాతాలో షేర్ చేసి విజయ్ దేవరకొండకు జన్మదిన శుభాకాంక్షలందజేశారు. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ పీరియాడిక్ డ్రామా చిత్రీకరణ పూర్తి చేసుకొని విడుదలకు సిద్ధంగా ఉంది. ఇక విజయ్ దేవరకొండ కథానాయకుడిగా రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ ఓ చిత్రాన్ని తెరకెక్కించబోతున్న విషయం తెలిసిందే. బ్రిటీష్‌కాలం నాటి కథ ఇది. రష్మిక మందన్న కథానాయిక. శుక్రవారం స్పెషల్‌పోస్టర్‌ను విడుదల చేసిన మేకర్స్ విజయ్‌కి బర్త్‌డే విషెస్ తెలిపారు. ఈ పోస్ట్‌లో ధ్యాన ముద్రలో కనిపిస్తున్నారు విజయ్ దేవరకొండ. అగ్ర నిర్మాత దిల్‌రాజు నిర్మాణంలో రవికిరణ్ కోలా దర్శకత్వంలో విజయ్ దేవరకొండ 'రౌడీ జనార్ధన్' చిత్రంలో నటించబోతున్న విషయం తెలిసిందే. రూరల్ యాక్షన్ డ్రామా ఇది. పాన్ ఇండియా స్థాయిలో నిర్మించనున్నారు. త్వరలో రెగ్యులర్ షూటింగ్ మొదలుకానుంది. శుక్రవారం ఈ



## అందంతో ఆగం చేస్తున్న బ్యూటీ!

కన్నడ ముద్దుగుమ్మ శోభ శెట్టి గురించి ఎంత చెప్పినా తక్కువే. కన్నడ బ్యూటీ అయినా తెలుగు అమ్మాయిలా తెలుగు చక్కగా మాట్లాడుతూ.. తన నటనతో తెలుగు అభిమానుల మనసు దోచుకుంది ఈ చిన్నది. బుల్లితెరపై తన విలనిజంతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైంది. అంతే కాకుండా బిగ్ బాస్ ద్వారా మరింత పాపులారిటీ సంపాదించుకుంది. ఇక తాజాగా ఈ బ్యూటీ చీరలో సిగ్గు పడుతూ.. తన అందంతో అందరినీ మాయ చేస్తోంది. కార్తీక దీపం ఫేమ్ మోనిత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. కార్తీక దీపం సీరియల్‌లో మోనిత పాత్రలో, తన విలనిజంతో అందరినీ ఆకట్టుకుంది ఈ చిన్నది. దీంతో ఈ అమ్మడుకు మంచి పాపులారిటీ వచ్చింది. ముఖ్యంగా బిగ్ బాస్‌కు వెళ్లిన తర్వాత శోభ శెట్టి మరింత పాపులారిటీ సంపాదించిందనే చెప్పాలి. సీరియల్‌లోనే కాకుండా, హౌస్‌లో కూడా తన విలనిజం చూపిస్తూ తన మార్క్ చూపెట్టింది. తెలుగులోనే కాకుండా ఈ బ్యూటీ కన్నడ బిగ్ బాస్‌కు వెళ్లి కూడా అక్కడ తన ఆట తీరుతో అందరినీ ఆకట్టుకుందంట. కానీ కన్నడ బిగ్ బాస్‌లోకి వెళ్లిన తర్వాత అనారోగ్యం కారణంతో మధ్యలోనే సెల్ఫ్ ఎలిమినెట్ అయ్యి బయటకు వచ్చినట్లు సమాచారం. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఈ బ్యూటీ తాజాగా తన ఇన్‌స్టాలో పలు ఫొటోలను షేర్ చేసింది. ఇందులో శోభ శెట్టి ఎల్లో చీరలో సిగ్గుపడుతూ కనిపించింది. అందులో ఈ అమ్మడు చూడటానికి చాలా అందంగా కనిపిస్తుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. మరి మీరు కూడా ఈ ఫొటోస్ పై ఓ లుక్ వేయండి



## అందాలతో కవ్విస్తున్న బ్యూటీ..

రితికా నాయక్.. ఢిల్లీకి చెందిన ఈ ముద్దుగుమ్మ మోడలింగ్ ద్వారా కెరీర్ ప్రారంభించింది. ఆతర్వాత నటిగా మారి ప్రేక్షకులను అలరిస్తుంది. ఆమె ప్రధానంగా తెలుగు చలనచిత్ర పరిశ్రమలో పనిచేస్తుంది. టాలీవుడ్ లో ఎంతోమంది యంగ్ హీరోయిన్స్ దూసుకుపోతున్నారు. వరుసగా ఆఫర్స్ అందుకుంటూ రాణిస్తున్నారు. రితిక నాయక్.. ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీలో జోరు మీద దూసుకుపోతున్న హీరోయిన్. మాస్ కా దాస్ విశ్వక్ సేన్ నటించిన అశోకవనంలో అర్జున కళ్యాణం సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. మొదటి సినిమాతోనే నటిగా మంచి మార్కులు కొట్టేసింది. కానీ ఈ సినిమా తర్వాత అమ్మడుకు అంతగా ఆఫర్స్ రాలేదు. నాని నటించిన హాయ్ నాన్న మూవీలో చిన్న పాత్రలో మెరిసింది. ఇక ఇప్పుడు ఈ బ్యూటీ క్రేజీ ఆఫర్స్ అందుకుంటున్నారు. మిరాయ్ చిత్రంలో మంచు మనోజ్ ప్రతినాయకుడిగా కనిపిస్తున్నాడు. అలాగే మెగా హీరో వరుణ్ తేజ్, మేర్లపాక గాంధీ కాంబోలో రాబోతున్న కొరియన్ డ్యాక్ డ్రాప్ హారర్ కామెడీ మూవీలోనూ ఈ అమ్మడు ఛాన్స్ దక్కించుకున్నట్లు సమాచారం. రితికా నాయక్ ఢిల్లీలో జన్మించింది. మిరాయి సినిమాలో తేజ సెజ్జ హీరోగా నటిస్తున్నాడు. అలాగే వరుణ్ తేజ్ నటిస్తున్న కొరియన్ కనకరాజు", సినిమాలతో పాటు మరో సినిమాను కూడా లైనప్ చేసింది. గోపీచంద్ హీరోగా సంకల్ప్ రెడ్డి దర్శకత్వంలో రూపొందుతున్నసినిమాలోనూ హీరోయిన్ గా నటిస్తుంది రితిక నాయక్.

# వసూళ్లలో కొంత భాగం సైనికుల సహాయనిధికి అందిస్తాం



'ఓవైపు మన సైనికులు దేశంకోసం పోరాడుతుంటే.. సినిమా సెలబ్రేషన్స్ చేసుకోవడం సరికాదు. అందుకే కేవలం ఆదరిస్తున్న ప్రేక్షకులకు కృతజ్ఞతలు చెప్పుకోడానికి మాత్రమే ఈ ప్రెస్‌మీట్ పెట్టాం. మన సైనికులకు సపోర్ట్‌గా నిలవడమే కాకుండా, ఈ సినిమాకు వచ్చే వసూళ్లలో కొంత భాగం సైనికుల సహాయనిధికి అందజేయనున్నాం.' అని అల్లు అరవింద్ తెలిపారు. ఆయన సమర్పణలో శ్రీవిష్ణు కథానాయకుడిగా రూపొందిన చిత్రం 'సింగిల్'. కేతిక శర్మ, ఇవానా కథానాయికలు. కార్తీక్‌రాజు దర్శకుడు. విద్య కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మాతలు. శుక్రవారం సినిమా విడుదలైంది.

ఈ సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో అల్లు అరవింద్ మాట్లాడారు. ఇంకా చెబుతూ 'ఉద్రిక్తతల నడుమ ఈ మూవీని విడుదల చేయడం కరెక్ట్ కాదేమోనని ముందు సందేహించాం. సినిమా కోసం వందలమంది పనిచేస్తారు. థియేటర్లపై వందల కుటుంబాలు ఆధారపడి ఉంటాయి. అందుకే తప్పుగా అర్థం చేసుకోరనే నమ్మకంతో సినిమాను విడుదల చేశాం. థియేటర్లలో ఆడియన్స్ రియాక్షన్స్ చూస్తే చాలా సంతోషంగా అనిపించింది. శ్రీవిష్ణు, వెన్నెలకిశోర్ అద్భుతంగా అలరించారు. ఇద్దరు హీరోయిన్లు చక్కగా నటించారు. అందరూ మెచ్చేలా సినిమాను తీసిన దర్శకుడికి అభినందనలు.' అని అల్లు అరవింద్ అన్నారు. ఇంకా హీరో శ్రీవిష్ణు, వెన్నెల కిశోర్, డైరెక్టర్ కార్తీక్‌రాజు, కేతిక శర్మ, ఇవానా, నిర్మాత విద్య కొప్పినీడి కూడా మాట్లాడారు.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com